

విశాఖ ఉక్కును పూర్తి సామర్థ్యంతో నడపాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పూర్తి సామర్థ్యంతో నడపాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. స్టీల్‌ప్లాంట్ బీసీ గేట్ వద్ద మంగళవారం పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యం అనాలోచిత నిర్ణయాల వల్లే ఉక్కు కర్మాగారం పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని అన్నారు. ఉక్కును పూర్తి సామర్థ్యంతో నడిపితేనే ఉక్కుకు భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఉక్కు కర్మాగారాన్ని తక్షణమే సెయిల్‌లో మెర్జ్ చేయాలని, అలాగే ఉక్కు ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ ఉక్కు కర్మాగారం పరిస్థితి రోజురోజుకు దిగజారుతుందని, రా మెటీరియల్ లేకపోవడం, ఉక్కు ఉత్పత్తికి తీవ్ర విఘాతం ఏర్పడుతుంది అని అన్నారు. ఉక్కు యాజమాన్యం ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మసేన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో పోరాట కమిటీ నాయకులు కె.ఎస్.ఎన్.రావు, డొక్కా నర్సింగరావు, కె.రాజబాబు, వై.టి.దాస్, రామ స్వామి, దొమ్మేటీ అప్పారావు, బొడ్డు పైడి రాజు, కారు రమణ, టి.జగదీష్, నమ్మి సింహాద్రి, శివరామ కృష్ణ, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

శ్మశాన వాటిక సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

విశాలాంధ్ర - తగరపువలస: భీమిలి మండలం తాళ్ళవలస పంచాయతీ యాతపేట గ్రామంలో ఎన్నో ఏళ్ళగా కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న చాలా ప్రధాన సమస్య శ్మశాన వాటిక. ఈ సమస్యపై స్థానిక ఉమ్మడి జనసేన, టీడీపీ నాయకులు భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావుకి తక్షణమే తెలియజేసి సమస్య పరిష్కరానికి శాశ్వతం మార్గం చూపుతామని తాళ్ళవలస పంచాయతీ జనసేన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు బోని శ్రీనువాసురావు, రీసు రాజు, యర్ర సురేష్, కాకర అప్పలరాజు, యర్ర ఆనంద్, చుక్క రవి, చిల్ల గోపాల్ పాల్గొన్నారు.

11న సీఎం చంద్రబాబు పర్యటన

విజయవంతం చేయాలి

హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 11వ తేదీన జిల్లాకు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత జిల్లా అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం తొలిసారిగా ముఖ్యమంత్రి విశాఖకు విచ్చేస్తున్నారని, ఆయన పర్యటన ఏర్పాట్లలో ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని స్పష్టం చేశారు. కొందరు అధికారుల్లో నిర్లిప్తత ధోరణి కనిపిస్తుందని, దాన్ని విడనాడి స్వంత కార్యక్రమంలా భావించి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సీఎం సన్నాహక ఏర్పాట్లపై మంగళవారం సాయంత్రం మెడ్ టెక్ జోన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంకబ్రత భాగ్చి, జాయింట్ పోలీస్ కమిషనర్ డా.కె.ఫక్కీరప్ప, జీవీఎంసీ కమిషనర్ సీఎం.సాయికాంత్ వర్మలతో కలిసి జిల్లా అధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖపట్నం ప్రాంతమంటే సంతోషాలకు, ఆనందాలకు నిలయ మని, ఇక్కడ మౌళిక వసతులు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ ప్రాంతమంటే ముఖ్యమంత్రికి చాలా ఇష్టమని, అందుకే దీనిపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో అవసరమైన అన్ని ఏర్పాట్లు అధికారులు గావించాలని, పటిష్ట భద్రతను ఏర్పాటుచేసి, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భోగాపురం నుంచి 11వ తేదీ మధ్యాహ్నం 1.45 గం.లకు స్టీల్ ప్లాంట్‌లోని మెడ్ టెక్ జోన్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు చేరుకుంటారన్నారు. మధ్యాహ్నం 2.30గం.ల నుంచి 3.30గం.ల వరకు సీఐఐ ఆధ్వర్యంలో జరిగే జాతీయ మండలి సదస్సులో పాల్గొంటారని అన్నారు. 3.30 గం.ల నుంచి 4.30 గం.ల వరకు మెడ్ టెక్ ఉద్యోగులతో ముఖాముఖి అనంతరం అదే ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రెండు మందుల తయారీ యూనిట్లను ప్రారంభిస్తారని తెలిపారు. తదుపరి ఎయిర్ పోర్ట్‌కు చేరుకొని, సాయంత్రం 5.00గం.ల నుంచి 6.00గం.ల వరకు ఎయిర్ పోర్ట్ లాంజ్‌లో విశాఖలో మౌళిక వసతుల కల్పనలో భాగంగా మెట్రో రైలు, ఎన్.హెచ్.ఏ.ఐ, వీఎంఆర్డీఏ, జీవీఎంసీ, తదితర విభాగాలు, జిల్లా అధికారులతో సమీక్షించి, విజయవాడకు బయలుదేరి వెళ్తారని కలెక్టర్ హోమ్ శాఖ మంత్రికి వివరించారు. జిల్లా అధికారులందరూ వారికి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని, పర్యటన చివరి వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారులు డి.హుస్సేన్ సాహెబ్, ఎస్.భాస్కర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, ఆర్ అండ్ బి, ఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీర్లు కె.కాంతిమతి, ఎల్.మహేంద్రనాథ్, జెడ్పీ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం.పోలినాయుడు, ఇతర జిల్లా, పోలీస్ అధికారులు, మెడ్ టెక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి జాతీయ రహదారిపై వ్యక్తి దారుణ హత్య

ఫైల్‌ఫోటో

విశాలాంధ్ర - గాజువాక: గాజువాక నియోజకవర్గం పరిధి అగనంపూడి జాతీయ రహదారిపై ఓ యువకుడు దారుణంగా హత్యకు గురయ్యాడు. అర్ధరాత్రి సమయంలో జరిగిన ఈ ఘాతుకానికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. హతుడు దాడి సూర్యకిరణ్ మల్కాపురం ప్రకాష్ నగర్ ప్రాంతానికి చెందిన వ్యక్తి. ఇతనికి ఇటీవలే గంగవరం ప్రాంతానికి చెందిన మేఘనతో ప్రేమ వివాహం జరిగింది. ఈ ప్రేమ వివాహాన్ని యువతి తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదిలా ఉంటే హతుడు సూర్యకిరణ్ తన భార్య మేఘనతో బతుకు తెరువు కోసం హైదరాబాద్ వెళ్లారు. స్థానిక అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో భర్త సూర్య కిరణ్ చేర్పించారు. యువతికి పాప పుట్టడంతో చూసేందుకు అగనంపూడి ఆసుపత్రికి వచ్చాడు. ఇదిలా ఉంటే, తమది ప్రేమ వివాహం కారణంగా యువతి తల్లిని బిడ్డను చూసేందుకు అంగీకరించలేదు. అవమానం జరిగిందని ఆమె గంగవరానికి చెందిన కొర్లయ్యకు సమాచారం ఇచ్చింది. సూర్య కిరణ్ ఆసుపత్రికి రాకను గమనించిన కొర్లయ్య అగనంపూడి జాతీయ రహదారిపై కాపు కాశాడు. అటుగా వస్తున్న సూర్యకిరణను తొలుత తన బైక్ తో ఢీకొట్టాడు. కింద పడ్డ కిరణ్ పై కత్తితో దాడి చేశాడు. గాయాలతో ఉన్న సూర్య కిరణ్‌ను ఆసుపత్రికి తరలిస్తూ ఉండగానే మార్గమధ్యమంలోనే ప్రాణాలు కోల్పో యాడు. ఇటు నిందితుడు కొర్లయ్య దువ్వాడ పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో అర్ధరాత్రి జరిగిన ఈ దారుణ హత్య స్థానికుల్లో భయాందోళనలకు గురి చేసింది.

కేజీబీవీని సందర్శించిన రాష్ట్ర జీసీడీఓ

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో కేజీబీవీ పాఠశాలను స్టేట్ జీసీడీఓ కల్పన శైలా మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు ఇచ్చిన కిట్లను పరిశీలించి కిట్లలో నాణ్యతను చూసిన అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఎల్ఐపి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం విద్యార్థుల మెనూ పరిశీలించి తదుపరి బోధనా తరగతుల గూర్చి తెలుసుకొని ఈ విద్యా సంవత్సరంలో ఎక్కువ ఉత్తీర్ణత సాధించటంపై దిశనిర్దేశం చేశారు. అంతా సవ్యంగా సంతృప్తికరంగా ఉండటం వల్ల సంతోషించి మరింత మెరుగ్గా విద్యార్థులను తయారు చేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, ఎంఈఓ, ప్రిన్సిపల్ గ్రేస్ లిల్లీ, తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి గస్తీలో సీపీ శంఖబ్రత బాగ్చి

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్: ప్రతీ రోజూ రాత్రి పోలీసు గస్తీలో భాగంగా భద్రత కావల్సిన ప్రతీ ప్రాంతాన్ని గత అర్ధరాత్రి స్వయంగా సిపి శంఖబ్రత బాగ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా బహిరంగ మద్యపానం చేస్తున్న వారిని పట్టుకొని కేసు నమోదు చేశారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తున్న వారిని, వ్యభిచారం కొరకు ఉన్న ట్రాన్స్ జెండర్‌ను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఓవర్ లోడ్‌తో ప్రయాణం చేస్తున్న ప్రయాణికుల ఆటోను పట్టుకొని కేసు నమోదు చేశారు. సీపీ ఇచ్చిన సమాచారంతో నెంబరు ప్లేట్ లేకుండా తిరుగుతున్న కొన్ని ద్విచక్ర వాహనాలను పట్టుకొని కేసులు నమోదు చేశారు. ఒక చోట ప్రజలు దొంగను పట్టుకొని నిర్బంధించారని సీపీ ఇచ్చిన 7995095799 నంబరుకు వచ్చిన సమాచారం మేరకు వెంటనే స్పందించిన కమీషనర్, (క్రైమ్స్) డీసీపీతో మాట్లాడి అక్కడకు పోలీసులను తక్షణం పంపి సదరు దొంగను అరెస్టు చేశారు. చివరగా మహారాణి పేట పోలీసు స్టేషన్‌కు వెళ్లిన సిపి అక్కడ సిబ్బంది విధులు నిర్వహిస్తున్న తీరును స్వయంగా పరిశీలించి, స్టేషన్ జనరల్ డైరీలో తన విజిటింగ్ హవర్స్‌ను రాశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాత్రి సమయంలో విధుల్లో మరింత శ్రద్ధగా పనిచేయాలని, తద్వారా స్మగ్లింగ్, వివిధ రకాల అసాంఘిక కార్యకలాపాలను అణిచివేయవచ్చన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ నరసింహస్వామి వారిని యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి ఎన్.ఆనందకుమార్, ఏఈఈ హరిరాజు, ప్రోటోకాల్ పర్యవేక్షణాధికారి కనకరాజు అర్చక బృందం సాదర స్వాగతం పలికారు. ఆయన ముందుగా కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడా మండపం ప్రదక్షిణ చేశారు. స్వామివారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చేయించారు. దర్శనం పిదప వేద పండితులు ఆశీర్వచనం పలికారు. సహాయ కార్యనిర్వహణాధికారి ఎన్.ఆనంద కుమార్ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట ఈఈ బందారు రాంబాబు, జనసేన 98వ వార్డ్ అధ్యక్షులు మజ్జి సూరిబాబు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు పోయినవి

షేక్ మొహమ్మద్ అలీ S/O లేట్ షేక్ బాబ్జి, డోరు. నెం.1-79-4/1, ప్లాట్ నెంబర్- 177, సెక్టర్-3, ధర్మ శక్తి నగర్, ఎంవిపి కాలనీ వద్ద, విశాఖపట్నం వాస్తవ్యులైన నేను యావన్మందికీ తెలియ జేయునది ఏమనగా మా తండ్రి గారు షేక్ బాబ్జి పేరు మీద ఉన్న అక్కయ్యపాలెం బ్రాంచ్ విశాఖ పట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కి చెందిన నా యొక్క ఒరిజినల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు నెం. 88650, 90420, 87765 గల మొత్తం మూడు బాండ్లు సదరు తేది: 04-07 -2024న టు వీలర్‌పై ఎంవిపి కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ పెద వాల్తేరు వెళ్తుండగా మార్గమధ్యలో పోయినవి. తదుపరి నేను వెంటనే స్పందించి ఎంత వెతికినా దొరకలేదు. కావునా ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రసుకు కాని, సెల్: 8341006527 నెంబర్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
షేక్ మొహమ్మద్‌అలీ

IN THE HONOURABLE COURT OF THE VII SPECIAL MAGISTRATE COURT AT VISAKHAPATNAM

STC 4967/2023

Between:
M/s. Rank Marketing Services, represented by its Proprietor Mr. R.Nanda Kishore, represented by their GPA Holder Smt. Ummidi Devamma ...Complainant
And
M/s. Sri Ganesh Enterprises, Represented by its proprietor Sri. Pudi Dalinaidu And another ...Accused

NOTICE

To:
A-1) M/s. Sri Ganesh Enterprises, Represented by its proprietor Sri. Pudi Dalinaidu D.No.6/15/74, Main Road, K.Kotapadu, Visakhapatnam - 531034
A-2) Sri. Pudi Dalinaidu, proprietor of M/s. Sri Ganesh Enter prised, Hindu, age 40 years, residing at D.No. 6/15/74, Main Road, K.Kotapadu, Visakhapatnam-531034

Please take notice that the above named Complainant have filed a complaint under Section 138 of the Negotiable Instruments Act, 1881 in this Court against A-1 and A-2 . You are hereby summoned to appear in the above Court in person or through a pleader duly instructed and the matter stands posted to 2.08.2024 at 10.30 AM for your appearance, in default of your appearance on the day and time aforesaid the matter will be heard and determined in your absence basing on the material available in the Court.

H.R.DORA
Advocate, VISAKHAPATNAM

అమ్మవారి సేవలో బెహర

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 92వ వార్డు వెంకటాపురం మూడు గుళ్ళు దగ్గర శ్రీ జువ్వాలమ్మ అమ్మవారి పండగ మహోత్సవాలు సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు బెహరా భాస్కరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లపు మహా లక్ష్మి నాయుడు, ఇల్లపు వరహాలు, సురేష్, జగదీష్ ఆలయ కమిటీ సభ్యులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీజీపీని కలసిన రాష్ట్ర బిసి సంఘం నేతలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ద్వారక తిరుమలరావును మంగళగిరి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎన్ని శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు. గత వైసీపీ ప్రభుత్వంలో బిసి కులాలను అసలు పట్టించుకోకుండా ఐదు సంవత్సరాలు కాలయాపన చేసిందని కులాలకు కావలసిన అభివృద్ధిని పక్కన పెట్టిందన్నారు. అంతేకాకుండా బీసీ కులాలపై జరిగిన దౌర్జన్యాలు, హత్యలు, మానభంగాలు మరల పునరావృతం కాకుండా శాంతి భద్రతలు కాపాడాలని కోరారు. నిబద్ధత, నిజాయతీ, క్రమశిక్షణకు మారుపేరైన ద్వారక తిరుమలరావును రాష్ట్ర డీజీపీగా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ని శ్రీనివాసరావు, కేశన, శంకరరావు రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీపీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం స్థానిక ఎంపీపీ కే.రాంబాబు జన్మదిన వేడుకలు మండల్ వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణరావు, జడ్పీ వైస్ చైర్మన్ సుంకరి గిరిబాబు పార్టీ శ్రేణులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు సమక్షంలో ఎంపీపీ రాంబాబు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాల యంలో మండల పరిషత్ అధికారులు, సిబ్బంది సమక్షంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

టీడీపీ పాలనలో పూర్వ వైభవం తీసుకొస్తాం

ఎంపీ శ్రీ భరత్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అన్ని వ్యవస్థలకు పూర్వ వైభవం వస్తుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్ అన్నారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచిత ఇసుకను అందరూ వినియోగించుకోవాలని, ఐదేళ్లు చతికిల బడ్డ అన్ని వ్యవస్థలకు మళ్ళీ పుర్వ వైభవం తీసుకువస్తామని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకుందామని, మళ్ళీ గృహ నిర్మాణ రంగం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఇసుకను ఆదాయ వనరుగా చేసుకుని దోచుకున్నారని ధ్వజమెత్తారు. 40 లక్షలు భవన నిర్మాణ కార్మికులను ఇబ్బంది పెట్టారని ఇప్పుడు వారికి మంచి రోజులు వచ్చాయని భరోసా ఇచ్చారు. విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధి మీద దృష్టి పెట్టామని, విశాఖ రైల్వే స్టేషన్ అభివృద్ధికి ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారన్నారు. రూ.600 కోట్లు పనులు బిడ్డింగ్ దశ పూర్తి అయిందన్నారు. రైల్వే జోన్ కోసం గత ప్రభుత్వం సరైన స్థలం ఇవ్వలేదని, ఇప్పుడు సరైన నిర్దేశిత స్థలం అందించే దిశలో ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ మీద లిఖిత పూర్వక హామీ ఇచ్చానని, తప్పకుండా ప్రయత్నం చేస్తానన్నారు. కేంద్రంలోను కూటమి ప్రభుత్వం ఉందని బాధ్యతయుతంగా పని చేసి స్టీల్ ప్లాంట్‌ను కాపాడుతాం అని పేర్కొన్నారు రాష్ట్రం లో రెండు ప్రదేశాల్లో గనులు, ఇసుక అందిస్తాం. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో నడవడం లేదు. స్టీల్‌ప్లాంట్ విస్తరణ సమయంలో జరిగిన ఖర్చు ఇబ్బంది వైపు నడిచిందన్నారు. కేంద్ర సహకారంతో స్టీల్ ప్లాంట్ సమస్యను పరిష్కరిస్తామని స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని అంశంగా పరిశీలిస్తాం అని చెప్పారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి మాట్లాడుతూ ఉచిత ఇసుకతో రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల్లో ఆనందం వెల్లివిరిసిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 15 రోజుల్లో మెగా డీఎస్సీ ఇచ్చామని, పెంచిన పింఛనుతో పాటు 7000 పింఛను అందించటం జరిగిందన్నారు.

ఇప్పుడు ఉచిత ఇసుకతో భవన నిర్మాణ కార్మికులకు మంచి రోజులు తెచ్చింది అని అన్నారు. అరాచక పాలన పోయి ప్రజా పాలన నడుస్తోంది అని తెలిపారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ సీతం రాజు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలవరశెట్టి శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన ఎన్.క్యూ.ఏ.ఎస్ బృందం

విశాలాంధ్ర - పెందుర్తి: జీవిఎంసీ 97వ వార్డు పరిధిలోని చినముసిడివాడ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ఇటీవల బెంగళూరు, నాగపూర్ నుంచి వచ్చిన ఎన్‌క్యూఏఎస్ బృందం తనిఖీ చేసింది. ఆసుపత్రిలో మెటర్నటీ హెల్త్, చైల్డ్ హెల్త్, న్యూ బార్న్ కేర్, అవుట్రీచ్ ప్రోగ్రాం, ఇమ్యునైజేషన్, జనరల్ మెడిసిన్ ఇలా పలు విభాగాలను పరిశీలించిన అనంతరం సౌకర్యాలపై రోగులతో మాట్లాడి వివరాలను నమోదు చేసుకున్నారు. ఆసుపత్రిలో పలు రికార్డులు పరిశీలించి 172 రకాల మెడిసిన్లు, 62 రకాల ల్యాబ్ టెస్టులు, వ్యాక్సినేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది అందరూ అంకిత భావంతో పనిచేసి సెంటర్ అభివృద్ధికి తోడ్పడాలని బృందం సభ్యులు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు డాక్టర్ సంగీత, డాక్టర్ ప్రశాంత్, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ భాగ్య రేఖ, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హనీషా, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు పోయినవి

షేక్ బాబులాల్ S/O లేట్ షేక్ బాబ్జి, డోరు నెం.1-79-4/1,ప్లాట్ నెంబర్- 177, సెక్టర్-3, ధర్మ శక్తి నగర్, ఎంవిపి కాలనీ వద్ద, విశాఖపట్నం వాస్తవ్యులైన నేను యావన్మందికీ తెలియ జేయునది ఏమనగా మా తండ్రి గారు షేక్ బాబ్జి పేరు మీద ఉన్న అక్కయ్యపాలెం బ్రాంచ్ విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్‌కి చెందిన నా యొక్క ఒరిజినల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లు నెం. 88651, 90408, 91537, 92063, 92064 గల మొత్తం ఐదు బాండ్లు సదరు తేది: 04-07-2024న టు వీలర్‌పై ఎంవిపి కాలనీ నుంచి ఉషోదయ జంక్షన్ పెద వాల్తేరు వెళ్తుండగా మార్గ మధ్యలో పోయినవి. తదుపరి నేను వెంటనే స్పందించి ఎంత వెతికినా దొరక లేదు. కావునా ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రసుకు కాని, సెల్: 9642086218 నెంబర్‌కు తెలియజేయగలరు.

ఇట్లు
షేక్ బాబులాల్

బ్రాహ్మణులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన

వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - విశాఖ క్రైమ్ : సామాజిక మాధ్యమాల్లో బ్రాహ్మణులపై అనుచిత వాఖ్యలు చేసిన పైలా దాస్ అనే వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాల భాను అర్చక పురోహిత సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంవీపీ పోలీస్ స్టేషన్‌లో బాలభాను అర్చక పురోహిత సంఘ సభ్యులు మంగళవారం వినతి పత్రం అందచేశారు. అనంతరం సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ పార్వతీపురం నుంచి రాయఘడ రోడ్డు లోగల "శివిని" గ్రామానికి చెందిన పైలా దాస్ బ్రాహ్మణ జాతిని దూషిస్తూ స్మార్త వైష్ణవ పండితులను కించ పరుస్తూ తన ఫేస్ బుక్ అకౌంట్లో, సోషల్ మీడియా ద్వారా బ్రాహ్మణుల మనోభావాలు దెబ్బతినేలా పలు వీడియోలు పోస్టు చేశారని ఆరోపించారు. ఉత్తరాంధ్రలో పలు బ్రాహ్మణ, మిత్ర సంఘాల పెద్దలు పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. దేశ శ్రేయస్సు, సమాజ అభివృద్ధికి నిత్యం తపించే బ్రాహ్మణులపై సంస్కారం లేని వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో మనోభావాలు దెబ్బతిన్న బ్రాహ్మణులందరూ ఏకమై తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ప్రజా ప్రతినిధులకు ఘన సత్కారం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం జిల్లా టీడీపీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ కార్యకర్తలకు సరైన గుర్తింపు ఇచ్చే పార్టీ టీడీపీ మాత్రమేనని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఇటు ప్రజలు అటు కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారని ఎవరు కూడా ఇక అటువంటి ఇబ్బందులు పడకూడదని జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృడ నిశ్చయంతో ఉన్నారని అన్నారు. అధికారంలో లేనప్పుడు ప్రతి కార్యకర్త కూడా కష్టపడి పనిచేసి అధికారులకు తీసుకురావడానికి కృషి చేసిన కార్యకర్తలు అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలు దూరం అవుతున్నారని ఇప్పుడు ఆ పరిస్థితి రాకూడదని కార్యకర్తలు ప్రభుత్వంలో భాగస్వాములు చేయటానికి నామినేటెడ్ పదవుల ద్వారా వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు. ప్రధానంగా ఉత్తరాంధ్రకి ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. వైసీపీ పాలనలో రాష్ట్రం ఆదోగతి పాలయిందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పది సంవత్సరాలైనా టీడీపీ అధికారంలో ఉండాలని అన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేసి ప్రజల కళ్ళల్లో ఆనందం చూడాలి అని అన్నారు. విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అతిపెద్ద నగరం విశాఖపట్నం ఇక్కడ అనేక స్థానిక సమస్యలు రైల్వే జోన్, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ సమస్యలను పరిష్కరించడానికి కలిసి కృషి చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి ఆర్థిక వనరులు లేకుండా చేసేసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజ కవర్గ ఎమ్మెల్యే గణబాబు, జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, కార్పొరేటర్లు, టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

330 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లను సాధించించిన షాప్సీజి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న హైపర్-వేల్యూ ప్లాట్‌ఫాం షాప్సీ తన మూడేళ్ల ప్రస్థానంలో భారత్‌వ్యాప్తంగా 330 మిలియన్ యాప్ డౌన్‌లోడ్స్ ఘనతను సాధించిందని షాప్సీ బిజినెస్ హెడ్ ప్రత్యూష అగర్వాల్ వెల్లడించారు. గత మూడేళ్లలో 1,300 కేటగిరీల వ్యాప్తంగా అందుబాటు ధరలో ఉత్పత్తులను అందిస్తూ, 19,000 పైచిలుకు పిన్ కోడ్‌లకు కార్యకలాపాలను విస్తరించి, భారత్‌లో నగరాలు, పట్టణాలవ్యాప్తంగా 1.4 మిలియన్ల (ఫ్లిప్‌కార్ట్ సహా) విక్రేతలకు తోడ్పాటు అందిస్తూ, హైపర్‌వేల్యూ ఆన్‌లైన్ షాపింగ్ అనుభూతి మరింత మెరుగ్గా ఉండేందుకు షాప్సీ కృషి చేస్తోందన్నారు.

ప్లాట్‌ఫామ్ మూడో వార్షికోత్సవం సందర్భంగా ఫేవరెట్ హైపర్-వేల్యూ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌గా నిలిపిన కస్టమర్లు, విక్రేతలు, భాగస్వాములతో వేడుక జరుపుకుంటున్నామన్నారు.

భారత్ అవసరాలకు అనుగుణంగా అసాధారణ స్థాయిలో విలువను జోడించడం, వినూత్నత, మరియు కస్టమర్ ఆధారిత విధానాలను పాటించడంపై మాకు గల నిబద్ధతకు ఈ ప్రస్థానం నిదర్శనంగా నిలుస్తుందన్నారు.

గర్భిణీలకు ప్రత్యేక తనిఖీలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం గర్భిణీలకు పీఎంఎంఎస్‌వై కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. వైద్య అధికారి డాక్టర్ షహనాజ్ సాధియ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 48 మంది గర్భిణీలు అవసరమైన వైద్య సేవలు పొందారు. అందరికీ అవసరమైన ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ షహనాజ్ సాధియా మాట్లాడుతూ గర్భిణీలు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని కోరారు. హిమోగ్లోబిన్ పరీక్షలు ప్రతి గర్భిణీ చేయించుకోవాలని తెలిపారు. ప్రతినెలా ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్‌పీల వద్ద తనిఖీలు చేయించుకున్న గర్భిణీలు ఆరవ నెల నుంచి ప్రసవం అయ్యేవరకు ప్రతీ నెలా వైద్య అధికారి వద్ద తనిఖీ నిర్వహిం చుకోవాలని తెలిపారు. వైద్య అధికారుల వద్ద తనిఖీ చేయించుకోవడం వల్ల సుఖ ప్రసవాలు జరుగుతాయని తెలిపారు. నెల 9, 10 తేదీలో పీఎంఎంఎస్‌వై కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు తనిఖీలు పీహెచ్‌సీలో జరుగుతాయని గర్భిణీలు ఈ సేవలు ఉపయోగించుకునేలా సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి, శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ శ్రీదేవి, సూపర్వైజర్ రత్నం, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణ మోహన్ పార్వతమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ ఈశ్వరరావు, ఫార్మసీ ఆఫీసర్ జయకుమార్, ఎం ఎల్ హెచ్ పీ లు, ఏ ఎన్ ఎం లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేదమాతకు కార్పొరేటర్ ముమ్మన పూజలు

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లి గ్రామంలో కొలువైన ఉన్న శ్రీ వేదమాత గాయత్రి అమ్మవారికి ఆభరణాలు అలంకరణ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని ప్రత్యేక పూజాదికాలు జరిపించారు. ఆలయ నిర్వాహకులు కెంగం రామకృష్ణ స్వామి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ అమ్మవారికి పూజాభిషేకాలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి సిద్ధాంతి మల్లిమణుగుల రవిబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు అయిత యెర్రయ్య, దువ్వి అప్పారావు, కంచిబోయిన వెంకటసంతోష్, మల్లువలస సూర్యనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బీచ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: కోస్టల్ బ్యాటరీ నుండి ఆర్కే బీచ్ వరకు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్మెంట్) కె.ఎస్.విశ్వనాథన్ ఇతర అధికారులతో కలిసి బీచ్ రోడ్ లోని కోస్టల్ బ్యాటరీ నుండి ఆర్కే బీచ్ వరకు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖ నగరానికి వచ్చే అవకాశం ఉన్నందున ఆయన కోస్టల్ బ్యాటరీ వద్ద ఉన్న హెలీపేడ్ పరిసరాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాలలోను, బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రత చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ ను, నాల్గవ జోన్ జోనల్ కమిషనర్ ప్రసాద్ రావు లను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్లపై గుంతలు లేకుండా చూడాలని, రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని ప్రధాన ఇంజనీరు రవి కృష్ణరాజు, పర్యవేక్షక ఇంజనీరు సత్యనారాయణ రాజులను ఆదేశించారు. అలాగే పరిసరాలలో పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని సెంటర్ మీడియన్ లలో, సైడ్ మీడియన్ లలో, బీచ్ గార్డెన్లలో అవసరమైన చోట కొత్త మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దాలని డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ పి.వి.వి.సత్యనారాయణ రాజు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఆర్టికల్చర్ ఎం.దామోదర రావు, సహాయ వైద్యాధికారి డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి కేజీహెచ్‌లో వైద్య పరీక్షలు

చొరవ తీసుకున్న సిపి...

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో నగర సివిల్, ఆర్మడ్ రిజర్వ్, హోం గార్డ్‌లకు కే.జి.హెచ్ ఆసుపత్రి సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. గత నెల విశాఖ నగర పోలీసులు సుమారు 3500 మందికి పూర్తి రక్త గణన, లిపిడ్ ప్రొఫైల్, కాలేయ పనితీరు పరీక్ష, కిడ్నీ ఫంక్షన్ టెస్ట్,థైరాయిడ్ ప్రొఫైల్, పూర్తి మూత్ర విశ్లేషణ, డయాబెటిక్ ప్రొఫైల్, ఈసీజీ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఆయా పరీక్షలలో ఆరోగ్యం ప్రమాదభరితముగా ఉన్న సిబ్బందిని, కే.జి.హెచ్ ఆసుపత్రి వైద్యులు పరీక్షించి అవసరమైన చికిత్స, మందులు ఈ మెడికల్ క్యాంపు ద్వారా తెలియజేశారు. పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో రెండు వారాల పాటు నిర్వహించనున్న ఈ మెడికల్ క్యాంపులో మంగళవారం 49 మంది పోలీసు సిబ్బంది వైద్యులను సంప్రదించి, అవసరమైన చికిత్స, మందులు తీసుకోవడం జరిగింది. 49 మందిలో ఒకరికి శస్త్ర చికిత్స చేయవలసినదిగా వైద్యులు సూచించారు. నగర పోలీసు కమీషనర్ సిబ్బంది సంక్షేమం, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం పట్ల నగర పోలీసు శాఖ అధికారులు మరియు సిబ్బంది తమ హర్షం తెలియజేశారు.

స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో కలపాలని కేంద్రాన్ని కోరాం

సెయిల్ ఇండిపెండెంట్ డైరెక్టర్ సాగి కాశీ విశ్వనాథరాజు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌కి ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని, స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా చూస్తామని కేంద్రమంత్రి కుమార స్వామి హామీ ఇచ్చారని సెయిల్ ఇండిపెండెంట్ డైరెక్టర్, ఏపీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ్ రాజు అన్నారు. మంగళవారం ఆయన విశాఖలోని బిజెపి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాకుండా కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు. రాష్ట్రంలో జగన్ దుర్మార్గ పాలన అతంతం అయ్యిందని కూటమి ప్రభుత్వం ఏర్పడడం సంతోషం అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఏపీలో అభివృద్ధి సాధ్యమన్నారు. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ తో నిర్వీర్యం చేశారన్నారు.జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్ర అభివృద్ధి వెనక్కి వెళ్ళిపోయిందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రత్యేక రైల్వే జోన్‌కి మేము కట్టుబడి ఉన్నామని, అయితే గత ప్రభుత్వం లాండ్ ఇవ్వలేక పోయిందని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో కేంద్ర మంత్రి కుమార స్వామి భేటీ కానున్నారని, సమస్యలు పరిష్కరిస్తారన్నారు.

కురపల్లిలో శ్రీ దుర్గాలమ్మ తల్లి పండగ

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ కురపల్లి గ్రామంలో కొలువై ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ తల్లి పండగ మహోత్సవాలని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతి ఏడాదిలాగే ఆషాడ మాసంలో ఈ పండగను గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామంలో ఉన్న భక్తులు కూడా ఈ అమ్మవారి పండగకు హాజరై తమ మొక్కుబడులను తీర్చుకుంటారు. పండగ సందర్భంగా విద్యుత్ అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు, డోలు డప్పు వాయిద్యాలతో ఉదయం అమ్మవారిని ఘటంతో ఊరంతా ప్రతి గడపకు తిరిగి జోలి పట్టి అనంతరం సాయంత్రం ఐదు గంటల నుంచి దేవుడిళ్ళు దగ్గర నుంచి అమ్మవారి గుడి వరకు అమ్మవారి భారీ సంబరాలతో గుడికి చేరుకుని అమ్మవారికి గ్రామస్తులు మొక్కుబడులను చెల్లిస్తారు. ఈ అమ్మవారి పండగ ఉత్సవాలను గ్రామ పెద్దలు ఎంతో ఘనంగా నిర్వహించారు.

జోన్ 2లో విచ్చలవిడిగా అనధికార నిర్మాణాలు

ముడుపుల మత్తులో టౌన్ ప్లానింగ్ సిబ్బంది

విశాలాంధ్ర - పీఎం పాలెం: జీవీఎంసీ జోన్ 2 పరిధిలో అనధికార నిర్మాణాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఈ జోన్ ఏసీపీగా పనిచేస్తున్న సభనం శాస్త్రి గత వైసిపి ప్రభుత్వంలో మున్సిపల్ మంత్రి సురేష్ పేరు చెప్పి, మంత్రి అనుచరుడుగా టౌన్ ప్లానింగ్ లో చక్రం తిప్పి విస్తరిస్తున్న మధురవాడ జోన్‌లో విధులను నిర్వహిస్తూ రెండు చేతులా కోట్లాది రూపాయలు సంపాదించారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున వ్యక్తమవుతున్నాయి. అడుగడుగునా అనధికార నిర్మాణాలు సాగుతున్నా అడిగేవారు కరువయ్యారు. జీవీఎంసీ కమిషనర్ సైతం ఈ ఏసీపీని గాడిలో పెట్టలేకపోయారన్న ప్రచారం సాగుతుంది. కేవలం గత ప్రభుత్వంలో మంత్రి అండ చూసే ఆయన ఆడిందే ఆటగా పాడిందే పాటగా టౌన్ ప్లానింగ్ భాగంలో సాగిపోయిందని సిబ్బంది అనుకుంటున్నారు. ఇక ఈ జోన్‌లో టిపిఓగా పనిచేస్తున్న వరప్రసాద్ కూడా విచ్చలవిడిగా అనాధకార నిర్మాణాలను ప్రోత్సహిస్తూ రెండు చేతుల సంపాదిస్తున్నారని వీరిపై అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని అనేకమంది స్థానికులు అంటున్నారు. వీరికి చైన్ మాన్ రమేష్ సూత్రధారిగా మారి అనధికార నిర్మాణాలు వసూళ్ల కార్యక్రమం చేపట్టి అధికారులకు అందజేస్తున్నాడని ప్రచారం సాగుతుంది. కొమ్మాదిలో, పీఎం పాలెంలో వుడా కాలనీ రోడ్డులో, శిల్పారామం సమీపంలో, స్వతంత్ర నగర్ కాలనీలో, ఇలా అడుగడుగునా జాతీయ రహదారికి ఇరువైపులా కమర్షియల్ షాపులతో పాటు అదనపు అంతస్తులు, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలుకు లక్షల్లో టౌన్ ప్లానింగ్‌లో ఈ ముగ్గురు సిండికేట్‌గా మారి వసూలు చేస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొత్త ప్రభుత్వంలో కూడా వీరి హవా సాగడంపై పెద్ద ఎత్తున ప్రజలు మండిపడుతున్నారు. సామాన్య పేద ప్రజలు ఇల్లు నిర్మించుకుంటే లక్షల్లో ముడుపులు చెల్లించాల్సి వస్తుందని, బిల్డర్లకు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తూ, అదనపు అంతస్థులను ప్రోత్సాహిస్తూ, అనేక అక్రమ టిడిఆర్‌లు కూడా జారీ చేశారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి.

కొనుగోలుదారులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం జంక్షన్ వేములవలస దుకాణాల్లో గోడౌన్ల తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ సంచాలకులు ప్రత్యేక అధికారి ఏఎస్ ఆర్ జిల్లా కె.వి చౌదరి, విజిలెన్స్ సిఐ రవి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎరువులు దుకాణాలు పరిశీలన చేసి ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు ధరలు అమ్మకాలకు సంబంధించిన వివరాలు పరిశీలన చేసి గోడౌన్‌లో నిల్వలను గమనించారు. డీలర్ల దగ్గర్నుంచి కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలుదారులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం వ్యవసాయ అధికారి సంధ్యా రత్నప్రభ, పురుగుల మందుల యజమానులు పాల్గొన్నారు.